కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 11 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 338 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

టీడీపీ నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు
బీజేపీ నుంచి సోము వీర్రాజు నామినేషన్
హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు



2



## మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్

2



## నటుడి అవతారం ఎత్తనున్న జగ్గారెడ్డి

**ఈ ఉగాదికి స్టోరీ విని, వచ్చే ఉగాది నాటికి పూర్తి**
**ఎమ్మెల్సీ అభ్యర్థుల లిస్టు చూసి మైండ్ బ్లాంక్ అయ్యింది**
**నేను ఇంకా షాక్‌లోనే ఉన్నాను**

హైదరాబాద్ మార్చి 10 (నిఘా న్యూస్): తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఫైట్ చేస్తానని, త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడిం చారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ..మిగతా 2లో

# కేసీఆర్‌ను... గద్దె దింపింది నేనే

## కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు



- పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా ఇప్పించింది కూడా నేనే
- కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు
- తెలంగాణ కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తాను
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ మార్చి 10(నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు. అసలు కేటీఆర్ ఎవరు ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా ..మిగతా 2లో



## ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమేనా!

**ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ**
**నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ**
**రెండు తెలుగు రాష్ట్రాలలో పది స్థానాలకు పోటీ**

హైదరాబాద్/ అమరావతి మార్చి 10 (నిఘా న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల పక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని ..మిగతా 2లో

## నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు

సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు
బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్

2

## మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

**నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు**



హైదరాబాద్ మార్చి 10 (నిఘా న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకట్కెన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్భంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన ..మిగతా 2లో

## ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

**ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు**
**సీఎం చంద్రబాబు నాయుడు**
**ప్రభుత్వ పథకాల అమలు నిర్వహణపై సమీక్ష**



అమరావతి మార్చి 10 (నిఘా న్యూస్): ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్దిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు ..మిగతా 2లో



## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

**దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య**
**లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ మార్చి 10 (నిఘా న్యూస్): ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. 'ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న ..మిగతా 2లో

## అసెంబ్లీకి కేసీఆర్.. రాక పోవడమే మంచిది

**కానీ గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ రోజు వస్తారు: కేటీఆర్**



హైదరాబాద్ మార్చి10(నిఘా న్యూస్): ఈ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయసభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజరవుతారని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలోనూ కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్, మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎల్లుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడమే ..మిగతా 2లో

## ఈ మొగోడు... ఒలంపిక్స్ పెడతాడంట

అందుకు అవసరం అయ్యే లక్ష కోట్లు ఏడ నుండి తెస్తాడు
తెలంగాణలో ఖచ్చితంగా ఉప ఎన్నికలు ఖాయం
అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
ఫార్ములా కేసులో మళ్లీ నోటీసుల అవకాశం : కేటీఆర్

2

## పరువు హత్యలో నిందితులందరికీ యావజ్జీవం

**ప్రణయ్ హత్యలో కీలక పాత్ర పోషించిన సుభాష్ శర్మకు ఉరిశిక్ష**
**ఐదేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం**
**నల్గొండ కోర్టు సంచలన తీర్పు**



నల్గొండ మార్చి10 (నిఘా న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ..మిగతా 2లో

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

అమరావతి మార్చి10(నిఘా న్యూస్): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదెపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదెపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజేపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదుగురు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది.

# మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

మొదటి పేజీ తరువాయి...

కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'మిలియన్ మార్చ్'తో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డ సందర్భమని హరీశ్‌రావు అన్నారు. ఆంక్షల పద్మవ్యూహాన్ని బద్దలుకొట్టుకుని లక్షలాదిగా జనం తరలివచ్చారని గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని ఛిద్రం చేసి జలమార్గం గుండా ట్యాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికి 14 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెప్పారు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి సెల్యూట్ అని అన్నారు. ప్రాణాలు సైతం అర్పించిన అమరులకు జోహార్ తెలిపారు.

# నటుడి అవతారం ఎత్తనున్న జగ్గారెడ్డి

మొదటి పేజీ తరువాయి...

ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని, వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్ అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుమ అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని, దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎ భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

# పరువు హత్యలో నిందితులందరికీ యావజ్జీవం

మొదటి పేజీ తరువాయి...

ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పేషెంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ, అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హెూంమంత్రి హరేన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి, తిరిగి వస్తుండగా దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600 పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు ఐదు సంవత్సరాల 9 నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదల్కై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

# ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

మొదటి పేజీ తరువాయి...

అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని ఆదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్‌లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్‌లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీనుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని,వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిదేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని, క్యూల్కెన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని, వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్ ఫ్రం హెూంపై సర్వేరాష్ట్రంలో వర్క్ ఫ్రం హెూంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హెూంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హెూంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హెూం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హెూం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా తమకు తగిన అవకాశాలు లేవని,అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హెూం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హెూం సెంటర్లు, పని స్టేషన్ సెంటర్‌ల ఏర్పాటుకు ఉన్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థ్యం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసులపైనా సీఎం సమీక్ష చేశారు.

# కేసీఆర్‌ను... గద్దె దింపింది నేనే

మొదటి పేజీ తరువాయి...

చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది. అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులు తెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా,మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత, తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత. చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధికి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలు కాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# ఈ మొగోడు... ఒలంపిక్స్ పెడతాడంట

హైదరాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్): అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని, దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి, 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 కోట్ల ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు.

# అసెంబ్లీకి కేసీఆర్.. రాక పోవడమే మంచిది

మొదటి పేజీ తరువాయి...

మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని వివరించారు.బీఆర్ఎస్ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని పేర్కొన్నారు. ప్లీనరీ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు సభలు పెడితే ఇబ్బంది అని భావించామని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు
# ఏకగ్రీవమేనా!

మొదటి పేజీ తరువాయి...

5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29 తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎగ్గె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హాసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీ%జ%కాలం ఈ నెల 29 తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదల్కైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా మిగిలిన నలుగురు అభ్యర్థులు సోమవారం అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా, ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణం రాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది.

# మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్

హైదరాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్): మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హెూదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదల్కైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

మొదటి పేజీ తరువాయి...

ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవ దీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్ 267 కింద డజను నోటీసులు వచ్చాయని ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు ఫోటోలతో కూడిన జాబితాలను ఎక్సెల్ ఫార్మేట్‌లో ఉంచాలన్న తమ డిమాండ్‌కు ఎన్నికల కమిషన్ ఇంకా స్పందించలేదన్నారు.

# నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు

హైదరాబాద్ మార్చి 10 (నిఘా న్యూస్): ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010-2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు.



డాక్టరేట్ గ్రహిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ చోటే బాబాకు డాక్టరేట్ రావడాన్ని హర్షిస్తూ పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మంద వెంకటేశ్వర్లు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.డి. నవాజ్, ఖాజా, మల్సూర్, అర్షద్, చాంద్ పాషా, రాధాకృష్ణ, కర్నాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఖాదర్ బాబా,శఖిల్ తదితరులు పాల్గొన్నారు.

*-ఖమ్మం, మార్చి 10 (నిఘా న్యూస్):*

## భవిష్య స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**మహేశ్వరం, మార్చి 10 (నిఘా న్యూస్):** విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందించడమే భవిష్య స్కూల్ లక్ష్యమని భవిష్య స్కూల్ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భవిష్య స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆట, పాటలు, నృత్య కళా నైపుణ్యంతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందించి, అభినందించారు. అనంతరం రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, విద్య అందించడం భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా విద్యార్థులను తయారు చేయడం తమ లక్ష్యమని అన్నారు. గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థులకు ఒక మైలురాయి లాంటిది అని అన్నారు. ఇప్పటినుండి విద్యార్థుల్లో ఉన్నత చదువు చదవాలని ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శిల్ప, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తి, మార్చి 10 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని పానగల్ నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దామోదరం రెడ్డి అందజేశారు. రానున్న పరీక్షలలో బాగా చదివి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాఠశాలకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమలాదేవి, ఫిజికల్ సైన్స్ అధ్యాపకులు బాల గురుమూర్తి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, కాంగ్రెస్ యువ నాయకులు ఆంటోనీ, మునిరాజా, కామి నాగరాజు, గుణశేఖర్, తేజ, మహేష్, నాగరాజు, సంతోష్, మాస్, తరుణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు బాధ్యతలను మరింత పెంచుతాయి

### ధాత్రి రత్న సేవా రత్న పురస్కారం అందుకున్న ఎం.సుధా రెడ్డి



**హైదరాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్):** మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్ లో వరల్డ్ కన్స్యూమర్ రైట్స్, ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాత్రి రత్న సేవా రత్న పురస్కారం అవార్డును మహిళ సమస్యలపై పోరాటం చేసినందుకు గాను మేడ్చల్ డబ్ల్యు సి ఆర్ చైర్మన్ ముక్కెర్ల సుధా రెడ్డిని ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేశారు. వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ వ్యవస్థాపక నేషనల్ చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ద్వారా అవార్డు అందుకోవటం, బాధ్యతను మరింత పెంచిందని సుధారెడ్డి మీడియాకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సభ్యులు అనూష, గాయత్రి, స్వప్న, సుజాత దివ్య తదితరులు పాల్గొంన్నారు.

## అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తాం

### కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్



**శేరిలింగంపల్లి, మార్చి 10 (నిఘా న్యూస్):** హాఫిజ్ పెట్ 109 డివిజన్ పరిధిలో ఉన్న సాయి నగర్ లోని అంగన్వాడీ కేంద్రని పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను అంగన్వాడి టీచర్ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్. అంగన్వాడి లొ ఉన్న సమస్యలను తన సొంత నిధులతో సమస్యను పరిష్కరిస్తాను అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంజు సాగర్, రెడ్డి, కామాజీ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాబు గౌడ్, రంజిత్, మహేష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే వర్ధంతి

### నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేత పిట్టల



**చిలుకానగర్, మార్చి 10 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో సావిత్రి భాయి పూలె వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చెసిన ఆమె చిత్రపటానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా ఉపాధ్యాయినిగా రచయిత్రిగా సేవలందించారని తెలిపారు. ఆమె జ్యోతిరావు పూలె సహకారంతో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి మహిళా సకల హక్కుల కొసం పోరాటం చేసారని నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాటం చేసారని పేర్కొన్నారు. ఆమె ఆధునిక భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని మానవ హక్కుల గురించి సామాజి సమ్యస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి మహిళా సేవా మండల్ అనే మహిళా సంగాన్న స్థాపించి బాల్య వివాహాలకు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారని ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్, పల్లె నర్సింగ్ రావు, గుడి ముధుసూధన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, మాస శేఖర్, అకిటి బాల్ రెడ్డి, విబి నర్సింహా, శనిగరం తిరుమలేష్, ఎడ్ల పరమేశ్వర్, మాటేటి కైలాసం, ప్రతాప్ రెడ్డి, గిరెడ్డి జనార్దన్ రెడ్డి, దాసరి సిద్దయ్య, నిమ్మనగోటి యాదగిరి, పోచయ్య, సుందర్, ముస్క అశోక్ ముదిరాజ్, యువజన నాయకులు గంధమల్ల బాలరాజు, కల్వల సంతోష్, పాలమాకుల సురేష్, యాసరేని నరేష్, ప్రజాపతి పొట్టోలు, రాజు, శ్యామ్, జిత్తు బర్తాకుల బాబు కల్వల సురేష్ ముదిరాజ్ దాచేపల్లి సాయికుమార్, యెల్లబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే మహిళలకు సాధికారిత

### జడ్పిటిసి సభ్యురాలు నంగా పద్మజా రెడ్డి



**చంద్రగిరి, మార్చి 10 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక జడ్పిటిసి కార్యాలయంలో మీడియా సమావేశం సోమవారం రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి నిర్వహించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహిళా సంక్షేమం సాధికారత భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు కార్యక్రమాలను ప్రారంభించడం శుభపరిణామమని మాజీ రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ నంగా పద్మజా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యంగా, సెర్ఫ్, మెప్మా, ఎంఎస్ఎం, రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యంగా మెప్మాలో, రాపిడో, స్వయం ఉపాధి పథకాలలో కేంద్ర ప్రయోజక పథకాలలో హెూటల్లో,స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్లలో,టిడ్కో లైవ్లీహుడ్ సెంటర్లలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చిన ఈ బహుమతికి మహిళలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.టీడీపీ తోనే మహిళా సాధికారత సాధ్యమని, చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని, సుధారెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు పులివర్తి సుధారెడ్డి ఒక రోల్ మోడల్ అని అన్నారు.

## వీర్నపల్లిలో చదువుల తల్లికి నివాళులు

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశం



**వీర్నపల్లి, మార్చి 10 (నిఘా న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరశురాం సూచన మేరకు వీర్నపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో భారత దేశం తొలి మహిళ ఉపాధ్యాయురాలు మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త,రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు మహాత్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.కుల మతాలకు అతీతంగా సమ సమాజ నిర్మాణంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె,తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి ఎంతోమందికి విద్యను అందించారని పేర్కొన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల, మహిళలకు సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని,నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసి ఆదర్శ దంపతులుగా ప్రసిద్ధి చెందారని తెలియజేశారు. విద్య మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కార మార్గమని అణగారిన వర్గాలకు విద్యనందించి చైతన్య పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చీరల శ్రీనివాస్ సలహాదారుడు దేశరాజు సత్తయ్య పిట్ల నాగరాజు కార్యదర్శి బోడ పృథ్వీరాజ్ తౌట్ అజయ్ జోగుల నవీన్ ఈడుగుల మైపాల్ బుర్ర వేణు కోశాధికారి దేశరాజ్ తిరుపతి, గంగాధర, నరేష్, మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ కు వినతి పత్రం

### తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్



**వెంకటాపురం, మార్చి 10 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరుతూ పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం మండలం అన్ని రంగాలలో అభివృద్ధికి చాలా వెనకబడి ఉందని, కాలం మారుతున్న జనాభా పెరుగుతున్న తరుణంలో మండలకేంద్రం అభివృద్ధికి నోచుకోలేకపోవడం, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇకనైనా మండల అభివృద్ధి కొరకు పునరాలోచించాలని కోరారు. అంతేకాకుండా వెంకటాపురం మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ నుండి ఉమారామలింగేశ్వర గుడి వరకు రోడ్డు విస్తరణ చేపట్టి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని,మండల యువత ఉపాధి కోసం రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయడంతోపాటు మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు, అంబేద్కర్, కొమరం భీమ్ కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో నడిచే ఇసుక క్వారీల నుండి వచ్చు ఆదాయం నుండి 80 శాతం నిధులు మండల అభివృద్ధికి వినియోగించాలని అన్నారు. మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో మంచి నీటి కొరత లేకుండా చూడాలని, అంతేకాకుండా వరంగల్ జిల్లా నుండి ములుగు జిల్లా మీదుగా మేడారం, ఏటూరు నాగారం, వెంకటాపురం, చర్ల, భద్రాచలం నియోజకవర్గం వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అభివృద్ధికి సంబంధించన పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు జాడి ఈశ్వర్ నేతకాని తెలిపారు.

## అంగన్వాడి వర్కర్ల పై ప్రభుత్వం నిర్బంధం అప్రజాస్వామికం

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప, మార్చి 10 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఐ(ఎం) కడప జిల్లా కమిటీ తరపున సిపిఐ(ఎం) కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఈ కింది పత్రికా ప్రకటన సోమవారం విడుదల చేశారు. సిపిఐ(ఎం) కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలందరికీ వారి నిరసనను తెలియజేసే హక్కు కల్పించిందని, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వారి న్యాయమైన కోరికల సాధన కోసం, తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు అంగన్వాడి వర్కర్లకు, హెల్పర్లకు ఇస్తానన్న జీతభత్యాలు రాష్ట్ర బడ్జెట్ లో కనపడక పోవడంతో ఛలో విజయవాడ శాంతియుత నిరసన ఆందోళనకు పిలుపునిచ్చారని, దానిని జరగకుండా అన్ని జిల్లాలలో అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం, గృహనిర్బంధం చేయడం, రైలు, బస్సు మార్గాలలో వెళ్లే వాళ్లను ఎక్కడికక్కడ మహిళలనే విచక్షణా జ్ఞానం లేకుండా దించి వేయడం అప్రజాస్వామికమైన చర్యని, ఇది దుర్మార్గమైన నియంతృత్వ పోకడ అని వారు తీవ్రంగా విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఐ(ఎం) కడప జిల్లా కమిటీ అంగన్వాడీలకు సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తుందని, వారి ఐక్య పోరాటానికి అండగా నిలుస్తుంది అని వారు తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను ఎప్పటినుండి అమలు చేస్తారో బడ్జెట్‌లో కనీస ప్రస్తావన చేయకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని.

## మహిళా లోకానికి దిక్సూచి సావిత్రి బాయి పూలే

### మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు



**రామంతపూర్, మార్చి 10 (నిఘా న్యూస్):** విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని రామంతపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ అన్నారు. సావిత్రి భాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామంతపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ ను, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుని బుర్ర మహేందర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో దివిటి మల్లయ్య, కే.పీ. శాంత, సబిత తులసి, అనురాధ నరసింహ, లక్ష్మణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిస్తా హౌస్ లో..


### నిబంధనలకు విరుద్ధంగా బేకరీ, టీ స్టాల్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి



**ఉప్పల్, మార్చి 10 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్ ముందు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బేకరీ, టీ స్టాల్ ను తొలగించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు చిలుకానగర్ డివిజన్ బిజెపి నాయకులు పి.రామరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిస్తా హెూటల్ పార్కింగ్ ప్రదేశంలో అనుమతులకు విరుద్ధంగా చాయ్ దుకాణం బేకరీ లను నిర్వహిస్తుండడంతో హెూటల్ కు వచ్చే జనం వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తుండడంతో ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ఆ రోడ్డున వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ కు వివరించారు. గత జనవరి 26 వ తేదీన హెూటల్లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక వాహనం లోపలికి వెళ్లలేక అనేక ఇబ్బందులు పడ్డారని, రోడ్డుపైనే అగ్నిమాపక శాఖ వారు వాహనాన్ని నిలిపి ప్రమాదాన్ని నివారించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బేకరీ టీ స్టాల్ తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జల్పల్లి బీజేవైఎం అధ్యక్షుడిగా పెబ్బేటి నాగార్జున

### బీజేవైఎం కార్యదర్శి గా గుర్రం శివ కుమార్ ఎన్నిక



**మహేశ్వరం, మార్చి 10 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ బిజెపి నూతన కమిటీ సమావేశం అధ్యక్షులు వివేకానంద గౌడ్ సమక్షంలో బీజేవైఎం అధ్యక్షుడిగా పెబ్బేటి నాగార్జున, బీజేవైఎం కార్యదర్శిగా గుర్రం శివ కుమార్ ఎన్నికయ్యారు. వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను పేదలకు అందేలా చూడాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం చేయాలని కోరారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డ్ మాజి కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, నాయకులు గణపతి చించోలే, మనోజ్ కుమార్, సంతోష్ కుమార్, బోడ హరికృష్ణ, సుమిత్ అద్పోలె, శ్రీను, మల్లేష్ యాదవ్, జాకీర్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపురి కాలనీలో మహిళా దినోత్సవం



**నాచారం, మార్చి 10 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ వార్డు కార్యాలయం స్నేహపురి కాలనీలో నాచారం డివిజన్లో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులు డివిజన్లోని బి ఆర్ ఎస్ పార్టీ మహిళలతో కలిసి కార్పొరేటర్ మహిళా దినోత్సవం వేడుకలు సంబరంగా జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా నాచారం డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు మహిళ పారిశుద్ధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి మహిళలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

## కేంద్ర నిధులను మళ్లించి.. విద్యార్థులను నష్టపరిచిన వైసిపి

### ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీచేయాలి

### లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**న్యూఢిల్లీ, మార్చ్ 10 (నిఘా న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం శ్రీ పథకం నిధులు సకాలంలో అందక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఆ నష్టాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ భర్తీ చేసి ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులను ఆదుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఢిల్లీలో లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర వాటాను స్వీకరించిన 30 రోజులలోపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర వాటాలను ఎస్ ఎన్ ఏ ఖాతాకు బదిలీ చేయాలని, అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో,వైసిపి ప్రభుత్వం మొదటి విడత బదిలీని 136 రోజులు ఆలస్యం చేసిందని, 142 రోజుల తర్వాత కూడా రెండవ విడత బదిలీ కాలేదని, ఈ జాప్యాల కారణంగా పీఎం శ్రీ పథకం అమలు తీవ్రంగా ప్రభావితం చేశాయని, దీంతో విద్యార్థులకు చాలా అవసరమైన విద్యాపరమైన మౌలిక సదుపాయాలు, సంస్కరణలు లేకుండా పోయాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు.


## సావిత్రి భాయి ఫూలేకు ఘన నివాళి

### బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి



**ముస్తాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్):** బిసి స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహాత్మా సావిత్రీ భాయి ఫూలే వర్ధంతి సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి, సిబ్బంది కోర్డినేటర్ హరీష్, సురేష్ కిరణ్మయి ,దివ్య ,మురళి, ప్రసాద్ ,అనిత, ఫ్యాకల్టీ రవి ,విద్యార్థిని,విద్యార్థులతో కలిసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ భారత మహిళా లోకానికి దిక్సూచి.బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువులు నేర్పించిన భారతీయ మొట్ట మొదటి మహిళా అధ్యాపకురాలు మహాత్మ స్వ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలోని పెద పిల్లలే తన పిల్లలుగా భావించి అక్షర జ్ఞానంతో తమ జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలికి జోహార్లు అర్పిస్తూ ఘన నివాళి తెలిజేశారు.విద్యతోనే జ్ఞానం, చైతన్యం వస్తుందని సమ సమాజం నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అప్పుడే ఆ మహనీయులకు ఘన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. వారి ఆశయాలను మనమంతా కొనసాగించాలని సూచించారు.

## కోర్టు వివాదంలో ఉన్న స్థలంపై కన్నేసిన గిరిజనేతరులు



**ఇల్లందు, మార్చి 10 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతమైన సుభాష్ నగర్ పంచాయతీ పరిధిలో 1/70, పెసా చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ, కొందరు గిరిజ నేతలు కోర్టు వివాదంలో ఉన్న స్థలాన్ని కాజేసెందుకు పూనుకున్నారంటూ ఆదివాసి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇల్లందు మండలం ఉమ్మడి సుదిమళ్ళ పంచాయతీ 2014న అప్పటి తాసిల్దార్ ఆదేశాల మేరకు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్ సుభాష్ నగర్ 603 సర్వేనెంబర్ లో గల ప్రాంతాన్ని పంచనామా నిర్వహించారు. ఇట్టి స్థలములో స్లాబ్ లెవల్ వరకు లేచిన పిల్లర్లు ఇటుక గోడలు ఉన్నవని. దీని విస్తీర్ణం 71.75 చదరపు గజములు, స్లాబ్ మొత్తం విస్తీర్ణం 725 ఇట్టి భూమిని ప్రభుత్వం ఆధీనంలోనికి మా ముందే తీసుకోనైనది అంటూ పంచనామ నిర్వహించిన సంఘాల నాయకులు తెలిపారు. ఇప్పుడు తెరపైకి కొందరు అమాయక ఆదివాసులను అడ్డుపెట్టుకొని ఆట్టి స్థలాన్ని కాజేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. కోర్టు వివాదంలో ఉన్న స్థలంలోకి ఇరువర్గాల వారు ఎవరు వెళ్లకూడదని తెలిసినప్పటికీ. అధికార పార్టీ ముసుగులో కొనసాగుతున్న కొందరు, ఈ స్థలాన్ని అడ్డ దారిలో అప్పనంగా దోచేందుకు చూస్తున్నారని సంఘాలు ఆరోపిస్తున్నారు. కోర్టు వివాదంలో ఉన్న స్థలాలలో ఎలాంటి నిర్మాణ పనులు చెయ్యకుండా.కోర్టు ఇచ్చే తీర్పు కోసం వేచి ఉండాలని. చట్టానికి లోబడి ఇరువర్గాల వారు కట్టుబడి ఉండాలంటూ ఆదివాసి సంఘాలు పేర్కొన్నాయి.

# విద్య వైద్యంపై దృష్టి సారించిన రేవంత్ సర్కార్

### ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు, మార్చి 10 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసిందని తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందంటూ పేర్కొన్నారు, గతంలో గురుకులాలు విడివిడిగా ఉండేవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదివే విధంగా ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ఇల్లందు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం చూసినట్లయితే విద్య పై దృష్టి పెట్టకపోవడంతో మన నియోజకవర్గానికి వచ్చినటువంటి బీసీ గురుకులాన్ని,పక్క నియోజకవర్గానికి పంపించిన దుస్థితి నెలకొందన్నారు. నేటికీ కొన్ని గురుకులాలలో మరుగుదొడ్లు, డైనింగ్ టేబుల్స్ లేక విద్యార్థులు అనేక అవస్థలు ఎదుర్కోవడం చాలా బాధాకరం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర వసతులతో పూర్తిస్థాయిలో విద్యను అందించలేక పోయిందన్నారు, ఇల్లందులో ఉన్న మైనార్టీ గురుకులం చూస్తే నేటికీ సింగరేణి ప్రైవేటు భవనంలోనే కొనసాగిస్తున్నారని అన్నారు, ఎస్టి గురుకులం పాతది అయిన దాన్ని డిగ్రీ వరకు చేసే ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇలాంటివి అన్ని దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి,ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు వంద పడకల ఆసుపత్రి ఇల్లందు నియోజక వర్గానికి ఇచ్చిన ఘనత ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పకుండా గెలిచిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు,గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసింది ఏమీ లేదని. సాలి సాలని డబల్ బెడ్ రూములు. రుణమాఫీ. ఈ బందు ఆ బంధు అనటమే తప్ప ఏ ఒక్క పథకాన్ని ఆచరించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యంపై పెద్ద పీట వేసిందని తెలంగాణ రాష్ట్రంలోఇల్లందు నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ఆసుపత్రిని,అలానే సింగరేణికి పుట్టినిల్లు అయిన ఇల్లందులో ఐటిఐ రూ.11 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇంత గొప్పగా నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నందుకు రేపు జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు చక్కటి తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపాల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ దానియల్,పులి సైదులు, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ సర్పంచ్ లు కల్తీ పద్మ, పాయం స్వాతి,పత్తి స్వప్న,ఐ ఎన్ టి యు సి నాయకులు నవీన్, కాంగ్రెస్ నాయకులు జాఫర్, చిల్ల శ్రీనివాస్, సురపాక సత్యనారాయణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి




**అంబర్ పేట, మార్చ్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ చరిత్రలో అత్యంత కీలకమైన మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిద్దామని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న లు పిలుపునిచ్చారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తి సందర్భంగా సోమవారం అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి సభ్యులు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణ సకల జనులు మొత్తం ఉద్యమ బాట పెట్టారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలకులు మిలియన్ మార్చ్ ను విఫలం చేయాలని తీవ్ర ప్రయత్నం చేసినా ఉద్యమ కారులు తిప్పి కొట్టారని వారు గుర్తు చేశారు. ఉద్యమకారుల రాజీలేని పోరాటం అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ సాధ్యమైందని వారు స్పష్టం చేశారు. మిలియన్ మార్చ్ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమ కారులు ఉద్యమాన్ని ఉధృతం చేశారని వారు వివరించారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ఉద్యమ కారుల సంక్షేమం లక్ష్యంగా తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజెఎసి నేతలు, ఉద్యమ నాయకులు రామగిరి ప్రకాష్, బండి రమేష్, ఉప్పు సుధాకర్, విద్యాసాగర్, అశోక్, వాసు, శ్రీనివాస్, పాండు, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి..

# మధ్యవర్తులు లేకుండా పోలీసు స్టేషన్ కు రావాలి

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మార్చ్ 10 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సి ఐ, ఎస్ ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు, చట్టాన్ని ఉల్లంఘించరాదని, అలాగే పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకు వెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలిపారు. పోలీసులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని ఒకవేళ పెండింగ్ ఉంటే అందుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదు దారులకు తెలియజేయాలని వీలైనంతవరకు ఫిర్యాదులను వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

### మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల యాదవ్



**ఘట్ కేసర్, మార్చి 10 (నిఘా న్యూస్):** మిషన్ భగీరథ నీటి సరఫరా కావాల్సినంత రీతిలో లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్ మున్సిపల్ కమిషనర్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. గత కొంతకాలంగా ఘట్కేసర్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో మిషన్ భగీరథ నుండి వచ్చే నీటి సరఫరా ఆశించిన రీతిలో రాకపోవడం వల్ల ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వినతిపత్రం ద్వారా తెలిపారు. మిషన్ భగీరథ నుండి వచ్చే నేటి సరఫరా అనుకూలంగా రాకపోవడంతో నీటి ఎద్దడి పట్టణంలో తీవ్రంగా ఏర్పడిందని వారు అన్నారు. రానున్న రోజుల్లో ఎండలు తీవ్రతరం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయని దీనికి ముందస్తు జాగ్రత్తగా పట్టణంలో ఉన్నటువంటి మంచినీటి బోర్లు అన్ని మరమ్మతులు చేయించాలని వారు కమిషనర్ని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్ని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ కొన్ని వార్డులలో శానిటేషన్ పనులు సరిగ్గా లేక ఎక్కడి చెత్త అక్కడే ఉందని దాంతో దుర్వాసన వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం వార్డులలో తిరుగుతూ చెత్త వేసే ప్రదేశాలలో వెంట వెంటనే చెత్తను ఎత్తి శుభ్రం చేయాలని వారు కోరారు. మున్సిపాలిటీ పట్టణ పరిధిలో కొద్ది రోజులుగా దోమలు బెడద చాలా ఉన్నందున వార్డులలో సాయంత్రం వేళలో వాకింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కమిషనర్ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బార్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు నాగరాజు, డిసిసి కార్యదర్శి ఆంజనేయులు, ఎన్ ఎఫ్ సి నగర్ మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, మాజీ ఆలయ చైర్మన్ చిత్తూరు యాదవ్, మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, యువజన అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్



**బాలాపూర్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** కమీషనర్ సరస్వతి ఆదేశాల మేరకు డ్రైనేజ్ సమస్యను పరిష్కరించే దిశగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వి యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం 20వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో డ్రైనేజీ పనులను పరిష్కరించినట్లుగా తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా చెత్త స్వచ్ఛ ఆటోకి తరలించాలని కోరారు. కాలనీవాసులు కొంతమంది చెత్త బండికి వేయకుండా రోడ్లపై వేస్తున్నారని, ఆ విధంగా చెత్త రోడ్లపై వేసే వారికి జరిమానా విధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బి రాకేష్, కాలనీవాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగునీటితో గురుకుల విద్యాలయం అస్తవ్యస్తం

### మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన యువజన సంఘం నేతలు




**ఘట్ కేసర్, మార్చి 10 (నిఘా న్యూస్):** మురుగునీటితో గురుకుల విద్యాలయం అస్తవ్యస్తంగా మారిందని యువజన సంఘాల నాయకులు సోమవారం ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న గురుకుల్ విద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా మురుగు నీరు ప్రవహిస్తుండడంతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఘట్కేసర్ యువత పల్లె విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘట్కేసర్ కమిషనర్ కు అట్టి సమస్యపై వినతి పత్రాన్ని అందజేశారు. వీరానంత త్వరలో ఇక్కడి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ను కోరారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన ఈ ఘట్కేసర్ లో ఓపెన్ డ్రైనేజీని పాలకులు మార్చలేక పోయారని వారు విమర్శించారు. అదేవిధంగా వాటర్ సంపు కూడా ఓపెన్ గా ఉండడంతో ప్రమాదకరంగా ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన కమిషనర్ అట్టి సమస్యను పరిశీలించి తగు చర్యలు చేపడతామని వారికి హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి నజీర్ దుండిగళ్ల ప్రకాష్, కౌకూరి రవికాంత్ ముదిరాజ్, సంజయ్ గౌడ్, గణేష్ గౌడ్, గుండ్ల శ్రీను, మోహన్, పాముల నితిన్ లు పాల్గొన్నారు.

## రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించండి

### సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్



**శ్రీకాళహస్తి, మార్చి 10 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతుల పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా పంట ధరలు దారుణంగా పడి పోయాయని ఆందోళన వ్యక్తపరిచారు. రైతులు ఎండనక, వాననక ,పగలనకా, రేఇ అనకా ఆరుకాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పెట్టుబడికి తెచ్చినటువంటి అప్పులకు వడ్డీ లు కట్టలేక బ్యాంకులలో తెచ్చినటువంటి రుణాలు కట్టలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితులలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఆశలతో ఉన్నారన్నారు. ప్రస్తుతం వారి ఆశలు అడియాసలై ఆవిరైపోయాయి అన్నారు. రైతులను మోసం చేస్తున్న దళారీలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతుల బతుకులు చిన్నాభిన్నమై పోవడం తప్ప రైతులను ఉద్ధరించినటువంటి ప్రభుత్వాలు ఏవి లేవన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## నిఘా ఎఫెక్ట్.. భోజన పంపిణీ పరిసరాలను శుభ్రం చేసిన సిబ్బంది



**అంబర్ పేట, మార్చ్ 10 (నిఘా న్యూస్):** నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పారిశుద్ధ్య విభాగం అధికారులు స్పందించారు. " దుర్గంధం వెదజల్లే ప్రాంతంలో మధ్యాహ్న భోజన పంపిణీ ఏర్పాట్లు " అని శీర్షికతో నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో సోమవారం వార్త కథను ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత వెంటనే సిబ్బందిని అక్కడికి పంపించారు. ఏఎంహెచ్ ఓ ఆదేశాల మేరకు భోజనం పంపిణీ కేంద్రానికి వచ్చిన పారిశుద్ధ్య సిబ్బంది అక్కడి పరిసరాలను శుభ్రం చేసి నీటితో కడిగారు. అనంతరం దుర్గంధం రాకుండా చుట్టూ బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. భోజన పంపిణీ కేంద్రం పరిసరాలలో బహిరంగ మూత్ర విసర్జన చేస్తే వేయి రూపాయల జరిమానా విధించబడుతుందని ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

## ఇండియా గెలుపుతో శ్రీరామ్ కాలనీలో సంబరాలు



**మహేశ్వరం, మార్చి 10 (నిఘా న్యూస్):** ఐసీసీ చాంపియన్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లో న్యూజిలాండ్ పై ఇండియా విజయం సాధించడం పట్ల జల్పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీ లో బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు పేల్చి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి శ్రీరామ కాలనీ క్రికెట్ అభిమానులు లక్ష్మణ్ ముదిరాజ్, వేణుగోపాల్, సంజు గిరి, గోపాల్, నర్సింగ్ రావు, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎం ఎన్ మద్దయ్య, ఏ ఆర్ ఎస్ ఐ గా జోగులాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొంది బదిలీపై నారాయణపేట జిల్లాకు రావడం జరిగింది. సోమవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పూల మొక్క అందించి కలవడం జరిగింది ఎస్పీ ప్రమోషన్ పొందిన మద్దయ్యకు రెండు స్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ పాల్గొన్నారు.

*-నారాయణపేట, మార్చ్ 10 (నిఘా న్యూస్):*

## మహిళలకు బహుమతులను అందజేసిన కార్పొరేటర్




**అంబర్ పేట, మార్చ్ 10 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ నరేంద్ర నగర్ చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, మహిళా కమిటీ అధ్యక్షురాలు స్వాతి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర నగర్ బస్తి మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు, మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగం ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,మహిళా నాయకులు రోజా, రేఖ,రాధ,శైలజ,స్రవంతి,లక్ష్మి మాధవి,రమాదేవి శ్రీమతి,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



**వరంగల్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఘన్ పూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డు లోని శివుని పల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు హెలిప్యాడ్ పరిశీలించడంతో పాటు సిఎంకు కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి లో సమీక్షా జరిపారు.

## కబడ్డీ పోటీలకు మొవ్వ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక




**మొవ్వ, మార్చ్ 10 (నిఘా న్యూస్):** జిల్లా పరిషత్ హై స్కూల్ మొవ్వ నందు జరిగిన సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్స్ లో మొవ్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనారు. బాలికల విభాగంలో నందేటి సంకీర్త్య (7. ఏ సెక్షన్) బాలురు విభాగంలో ఇంగువ ప్రదీప్ కుమార్(8- ఏ సెక్షన్) దేగల శ్యామ్యూల్ (9- సి సెక్షన్ ) స్టాండ్ బై గా మెరుగు మాల బాల హర్షవర్ధన్ (7- ఏ సెక్షన్) ఎంపికైనట్లు సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు తెలిపారు. పాఠశాల తరుపున జిల్లా స్థాయి సెలక్షన్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైన నందేటి సంకీర్త్య , ఇంగువ ప్రదీప్ కుమార్, దేగల శ్యామ్యూల్ ' స్టాండ్ బై గా మెరుగు మాల బాల హర్షవర్ధన్ వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ అప్పికట్ల రామారావు, మండలి మనోహరి లను పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి జాకీర్ అహ్మద్ ఉప కార్యదర్శి మేకరాణి, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అప్పికట్ల రామారావు మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మార్చి 14 15 16 తేదీలలో వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల నందు జరిగే 34వ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని రామారావు తెలిపారు.

# ఎమ్మెల్యే సబితా రెడ్డిని ఆదర్శంగా తీసుకుని మహిళలు ఎదగాలి



**బాలాపూర్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిత యాదవ్ సౌజన్యంతో మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ మాట్లాడుతూ ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితారెడ్డిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు. కార్యక్రమానికి హాజరైన మహిళలందరినీ శాలువాతో సన్మానించి మిమ్మల్ని అందజేశారు మహిళలతో లక్కీ డ్రా నిర్వహించి ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మహిళలు ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మహిళా మాజీ కార్పొరేటర్లు మేకల విజయలక్ష్మి, దోమలపల్లి ధనలక్ష్మి, మాదారి సురేఖ, గడ్డమీది రేఖ, అంగన్వాడీ టీచర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొమ్మరబోయిన భిక్షమమ్మ, కర్మన్ఘాట్ ఆలయ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, జిల్లా గ్రంధాలయ మాజీ డైరెక్టర్ మాధవి మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ ఉపాధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ పాలకుర్తి విజయలక్ష్మి, నియోజకవర్గం బీ ఆర్ ఎస్ మహిళా ప్రధాన కార్యదర్శి గీత, మాజీ ఎంపీటీసీ దిండు శృతి గౌడ్, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత, టెంపుల్ మాజీ డైరెక్టర్ సుర్వి లత గౌడ్, మహిళా ఉపాధ్యాయురాళ్లు, మహిళా అడ్వకేట్లు, డ్వాక్రా ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళా లీడర్లు, వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళలు, నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్ సిద్ధాల అంజయ్య, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### టీయుఎఫ్ఐడిసీ ఛైర్మెన్ చల్లా నర్సింహారెడ్డి



**బాలాపూర్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికంగా ఇంటి పన్నులు తగ్గించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని టీయుఎఫ్ఐడిసి ఛైర్మెన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో వంగా శంకరమ్మ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా తాము మీర్పేట్ కార్పొరేషన్ లో పెరిగిన ఇంటిపన్నులపై అనేక సార్లు పోరాడమని తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సబితా రెడ్డి కొద్దిగా తగ్గించినా మళ్ళీ పన్నులు యథావిధిగా వస్తున్నాయని అన్నారు. కాలనీల లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు కలిసికట్టుగా అందరూ ఏకతాటిపై ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ కాలనీలా అభివృద్ధికి తోడ్పాటు కల్పిస్తూ ఆదర్శవంతమైన అసోసియేషన్ గా పేరుపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఆంజనేయులు, జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కవితా బాలిరెడ్డి, మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే

### కురుమ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి అయిలన్న



**కరీంనగర్, మార్చి 10 (నిఘా న్యూస్):** సావిత్రిబాయి పూలే వర్ధంతి జిల్లా అధ్యక్షులు వంగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ సంధర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి అయిలన్న కురుమ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గడప కోటేశ్ కుమార్ వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణ నివాలి అర్పించడం జరిగినది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుచూ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని అన్నారు. మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు. నేటి మహిళలు అన్ని రంగాలలో ఉన్నారంటే వారి త్యాగం వారు చేసిన సేవా అని అన్నారు. వారి త్యాగం నేటి తరానికి బోదించవలసిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. ఆ మహనీయురాలి జయంతిని తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో దూడం చంద్ర శేఖర్ మియాపురం రాజెంద్ర చారి చింతకింది శ్రీనివాస్ పటేల్ పిట్టల హరీశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నిరసన దీక్షలు

### ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేశాకే పోటీ పరీక్షల ఫలితాలు విడుదల చేయాలి

**ములుగు, మార్చి 10 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించగా ఈ దీక్షలకు సంఘీభావంగా ములుగు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంద్రకోట సుధీర్ కుమార్ యాదవ్ విచ్చేసి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మాడిపెల్లి శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణను రెండు రోజులలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలలో చట్టబద్ధత చేసి ఆ తర్వాతే ఉద్యోగ పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేయాలని, అంతేకాకుండా అప్పటివరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటన నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి లేకుండా ఉన్నారని, తెలంగాణలో ఎస్సీ.వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని, అందుకోసం క్యాబినెట్ తీర్మానం మేరకు మార్చి 12 వరకు అసెంబ్లీలో వర్గీకరణ చట్టం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం,దానిని ప్రక్కన పెట్టి నేటి రోజున గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేస్తామని టీజీపీఎస్సీ ద్వారా ప్రకటన చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు, ఎస్సీల్లో ఉన్న ఇతర కులాలకు అన్యాయం చేయచూస్తున్నారని, ముఖ్యమంత్రి మాలల ఒత్తిడికి తలొగడం కాదు ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఉద్యోగ ఫలితాల ప్రకటన, నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో మరాఠీ రవీందర్ మాదిగ ఎంఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,రో%శీ%టాల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు, ఎమ్మెస్పీ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు బొచ్చు అరవిందు మాదిగ,ఎమ్మెస్పీ పార్టీ జిల్లా నాయకులు పెండల సుందరం మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ మండల నాయకులు కలవాల శ్రీను మాదిగ, సామర్ల వంశీ మాదిగ,ఇనుముల కుమార్ మాదిగ, కలవాల సంజీవ మాదిగ, సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు కడారి కిరణ్ మాదిగ, చంటి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** ఈ దేశానికి మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేతరాజు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 1841 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిందని అన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సకల హక్కుల కోసం పోరాటం చేయటం సామాజిక బాధ్యతగా నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిందని సమాజంలో కులతత్వం పురుషాదిత్య సమాజానికి వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరిసింగ్ నాయక్, సర్వసేవ సంఘ్ జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్,గోదాల రామకృష్ణ, రమేష్, ప్రియ, నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ శాఖ ప్రారంభం



**వరంగల్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ 10వ శాఖ సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామికగా నిలుస్తున్నది 1994 లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు 400 కోట్లు టర్నోవర్ పూర్తి చేసుకోవడం స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ కొండేటి శ్రీధర్ హనుమకొండ జిల్లా డి సి ఓ సంజీవరెడ్డి వరంగల్ జిల్లా డి సి ఓ ఎం నీరజ, బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్ ముందడ వేణుగోపాల్ పాపిరెడ్డి కూరపాటి చంద్రమౌళి గౌసుద్దీన్ పవన్, మందా స్వప్న, శ్రీనివాస్, హరినాథ్ ఫౌండర్ డైరెక్టర్ ముత్తిలింగం పాలారం కృష్ణమూర్తి బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు, బ్యాంకు సిబ్బంది వ్యాపార ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని గండి చెరువు గ్రామంలో రూ.47 లక్షలతో రంగనాయక స్వామి టెంపుల్ రోడ్డు మరియు ఊర్లో నుండి స్మశాన వాటిక రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఉపాధి హామీ పథకం 2025 సంవత్సరం కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ జక్కా సంజీవరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, టెంపుల్ కమిటీ చైర్మన్ జక్క రవీందర్ రెడ్డి, ఏఈ సూర్య తేజ, పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, ఏపీ సుధాకర్, టిఏ పద్మ, మాజి ఉపసర్పంచులు సిహెచ్ .శేఖర్ రెడ్డి, పి.సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ గౌడ్ మాజీ వార్డ్ సభ్యులు, కాంట్రాక్టర్ వెంకట్ రెడ్డి, కారోబార్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇన్చార్జిగా షఫీ ఖాన్

### ఉత్తర్వులు జారీ చేసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్





**ముస్తాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్):** కేటీఆర్ సేన రామగుండం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జిగా షఫీ ఖాన్ ను నియమించినట్లు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మెంగని మనోహర్ ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలోనే పచ్చని మాగానంగా ఉండేదని ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఎడారిలా మారిందన్నారు.మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. అలాగే నూతంగా ఎన్నికైన షఫీ ఖాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రామగుండం సోషల్ మీడియా ఇన్చార్జిగా ప్రకటించినందుకు రాష్ట్ర అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు. రామగుండం నియోజకవర్గం వ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేసి బిఆర్ఎస్ పార్టీని అధికారంలో నిలబెట్టడానికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాట మార్చుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని అలాగే కేంద్రంలో బీజేపీ తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ రైతాంగానికి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు.


## ఘనంగా గంగాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### హాజరైన మాజీ మంత్రి వేణు, జక్కంపూడి రాజా కుటుంబ సభ్యులు



**కోరుకొండ, మార్చి 10 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలంలోని గాడాల గ్రామంలో నూతన ఆలయంలో తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. గంగాలమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జక్కంపూడి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలోనే గంగాలమ్మ తల్లి ఆలయం ఎక్కడా లేదని మొట్టమొదటిసారిగా వైసీపీ ప్రభుత్వంలో గాడాల గ్రామంలో ఆలయ నిర్మాణానికి పునాది వేయడం జరిగిందని,నేడు ఆ ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నేతల అండ



**గోవిందరావుపేట, మార్చి 10 (నిఘా న్యూస్):** మండలంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్య బారినపడి బండారి లావణ్య మరణించగా విషయం తెలుసుకొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందు నాయక్ సోమవారం లావణ్య భర్త బండారి కిరణ్, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం గోవింద నాయక్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవ్వరు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్, మాజీ సర్పంచ్ దేవుడు సమ్మయ్య, భూ రెడ్డి మధు,బొల్లం ప్రసాద్, రేండ్ల శ్రీను,కొంపెల్లి కృష్ణారెడ్డి,రామ్ రెడ్డి, గోదా కనకయ్య,కుమ్మరి వెంకన్న,బడిగ రఘువీర్, చెల్లా సురేష్, సుర్ణ సంపత్, మీస బీరయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట, మార్చి 10 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి బహుళ సభ్య అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశము నిర్వహించారు. సమావేశంలో గర్భస్థ పూర్వము, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదం చట్టం 1994 అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో లింగ నిష్పత్తి గురించి అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లా దుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెడుతూ లింగ నిర్ధారణ తెలిపే కేంద్రాలపై 1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పి నల్లపు లింగయ్యకు సూచించారు. అలాగే మొదటి, రెండు మాసా లలో జరిగే గర్భస్రావాలపై దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిసిపి ఎన్ డి టి-చట్టం, గర్భస్థ లింగ నిర్ధారణ గురించి వివరించి, ప్రస్తుతం అనుమతి ఉన్న ఆసుపత్రుల వివరాలను తెలిపారు. జిల్లాలో కొత్తగా ఐదు స్కానింగ్ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిలో ఒకటి ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో పీ.వో.ఎం.హెచ్.ఎన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ పిసిపి ఎన్‌డిటి - చట్టం గురించి, విధి విధానాలు, వ్యతిరేకించే వారిపై చట్టరీత్యా విదించే శిక్షలు జరిమానాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం ఏవో క్రాంతి రేఖ, ఎంపీ హెచ్ఈఓ గోవిందరాజు, ఇంచార్జీ డెమో శ్రీనివాసులు, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో.. వంద పడకల ఆసుపత్రి, ఐటిఐ నిర్మాణం

**భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం, జిల్లా కలెక్టర్**



**ఇల్లందు, మార్చి 10 (నిఘా న్యూస్):** అత్యాధునిక సదుపాయాలతో రూ.38 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, రూ.11కోట్ల 50లక్షలతో ప్రభుత్వ ఐటిఐ కాలేజీ భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా. ఇల్లందు పట్టణంలో ఆయా భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు గుర్తించుకునేలా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అని అన్నారు.

# బైక్ రేసింగ్ లపై సీపీ దృష్టి



**విశాఖపట్నం, మార్చి 10 (నిఘా న్యూస్):** విశాఖలో బైక్ రేసింగ్ లకు అడ్డుకట్ట వేయడంపై సిపి శంఖబ్రత భాగ్చి దృష్టి సారించారు. వారాంతాల్లోనే బైక్ రేసింగ్‌లు ఎక్కువగా జరుగుతున్నడంతో ఆయా రోజుల్లో ప్రత్యేకంగా నిఘా పెట్టాలని సిబ్బందిని సోమవారం ఆదేశించారు. దీంతో గత వారం రోజుల్లోనే 54 మంది రేసర్ లు పోలీసులకు పట్టుబడడం, పరిస్థితికి అద్దం పడుతుంది.నగరంలో బైక్ రేసింగ్ లు తారాస్థాయికి చేరుకున్నాయి.

# కేర్ ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు

**హాజరైన నార్త్ జోన్ డీసీపీ ఎస్.రష్మి పెరుమాళ్**



**హైదరాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్):** బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. మహిళల బలాన్ని, సాధనలను గౌరవిస్తూ ఆసక్తికరమైన ప్రదర్శనలు, చర్చా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు, సానియా మీర్జా, సుష్మితా సేన్, పీవీ సింధు వంటి ప్రముఖ మహిళలకు అంకితమైన ప్రదర్శనలను ఆవిష్కరించారు. అదేవిధంగా, తెలంగాణ గ్రామీణ మహిళల గౌరవార్థం 10 అడుగుల తెలంగాణా గ్రామీణ మహిళ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సినీ దర్శకురాలు బివి.నందినీ రెడ్డి, పద్మశ్రీ డా.మంజుల ఆనగాని(క్లినికల్ డైరెక్టర్, కేర్ వత్సల్య), ఐపీఎస్ అధికారి ఎస్.రష్మి పెరుమాళ్(డీసీపీ, నార్త్ జోన్), సినీ నటి దివి వాద్య, సీనియర్ జర్నలిస్ట్ స్వప్న, ప్రముఖ అంకాలజిస్ట్ డా.ప్రగ్యా చిగురుపాటి పాల్గొన్నారు. వీరితో పాటు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, వైద్య బృందం, సిబ్బంది ఈ వేడుకలో భాగమయ్యారు.

# చైతన్యపు ప్రతీక సావిత్రిబాయి పూలే

**బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నివాళి**



**ఖమ్మం, మార్చి 10(నిఘా న్యూస్):** భారతదేశంలో మహిళా చైతన్యానికి విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే భారతదేశ సమాజ చైతన్యానికి ప్రతీక అని బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు తెలిపారు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ సమీపంలోని ఉన్నా ఆమె విగ్రహానికి బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ,భారతీయ సమాజంలో స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహానుభావురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. సామాజిక చైతన్యం కోసం ఆమె విశేష కృషి చేశారని ఆయన తెలిపారు. మహిళా చైతన్యంతోనే సామాజిక చైతన్యం సాధ్యమవుతుందని నమ్మిన జ్యోతిరావు పూలే బాలిక విద్య కోసం అనేక పాఠశాలలు ప్రారంభించారని ఆయన తెలిపారు.

నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ,సిపిఐ నాయకురాలు తాటి నిర్మల, నూనె శశిధర్, మద్దోజు శ్రావణ్, జ్వాలా నర్సింహారావు, మేకల రవికుమార్, నంబూరి శంకర్ రావు తదితరులు ఉన్నారు.

# నేడు ఆరె కటికల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ఆరె కటిక సేవాసమితి అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి**



**హైదరాబాద్, మార్చి 10 (నిఘా న్యూస్):** రవీంద్రభారతిలో నేటి సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఆరే కటిక సంఘం నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆరె కటికల ఆత్మీయ సమ్మేళణానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆరెకటిక సేవా సమితి అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులాభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి రాష్ట్ర నలు మూలల నుంచి స్వచ్ఛందంగా తమ బాధ్యతను గుర్తెరిగి కుల జంటలుగా పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఓ నిండు సభలో సీఎం ఆరెకటికల అభివృద్ధి, సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అరకటికల అభివృద్ధి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఇది కేవలం కుల సంఘం సమావేశం అని, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా కుల అభివృద్ధికి ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. పలు డిమాండ్లతో 11వ తేదీన జరగనున్న సమావేశానికి కొందరు పార్టీ మీటింగుగా రంగు పూస్తున్నారని, అది కేవలం తమ కులానికి సంబంధించిన సమావేశంగా గుర్తించాలని పేర్కొన్నారు.

# మల్లయ్య నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**బోడుప్పల్, మార్చి 10 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని మల్లయ్య నగర్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 50 మంది మహిళలు ఆటపోటీలు ఆడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో పురుషాధిక్య సమాజపు సంకెళ్లను తెంచి తొలి అడుగు వేసిన మహిళ పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు. భారత స్త్రీ ప్రపంచ స్త్రీలందరికీ ఆదర్శవాదిగా నిలుస్తోందన్నారు. రాజకీయ వేత్తలుగా, శాసనకర్తలుగా, శాస్త్రవేత్తలుగా, విమాన చోదకులుగా, అంతరిక్షంలో వ్యోమగాములుగా, న్యాయవాదులుగా, వైద్యులుగా అన్ని రంగాల్లో స్త్రీలు ముందడుగు వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# మున్సిపాలిటికి శాశ్వత కమీషనర్‌ను నియమించాలి

**● రెనివాట్ల మాజీ సర్పంచ్ భవాని శంకర్ ● నారాయణపేట జిల్లా కలెక్టర్ కు వినతి**




**మద్దూర్, మార్చి10 (నిఘా న్యూస్):** మద్దూర్ మున్సిపాలిటీకి శాశ్వత కమీషనర్ ను నియమించాలంటూ మున్సిపాలిటీ పరిధిలోని రెనివాట్ల మాజీ సర్పంచ్ భవాని శంకర్ సోమవారం ప్రజావాణిలో నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు.పదవులు ముగిశాక, కొత్తగా విలీనం చేసిన రెనివాట్ల గ్రామంలో పాలన పడకేసిందని రెండేండ్లు కావస్తున్న తమ పిర్యడ్‌లో చేసిన పనులకు ఇప్పటి వరకు ఫండ్స్ రాలేదని, కొత్త కమీషనర్‌ను నియమిస్తే మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన డ్రైనేజి,వీధి రోడ్ల మరమ్మతులు, తాగునీటి సరఫరా, విద్యుత్ లైట్లు తదితర సమస్యల పరిష్కారం అయ్యేందుకు వీలౌతుందని ఇది గ్రామ ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశమని తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# కామాక్షి పురంలో మహిళా దినోత్సవ వేడుకలు

**శ్రీ విరాట్ విశ్వకర్మ మహిళ పెడేషన్**




**రామంతపూర్, మార్చి 10 (నిఘా న్యూస్):** ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ మహిళా ఫెడరేషన్ రామంతాపూర్ వింగ్ హబ్సిగూడ డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను రామంతపూర్ కామాక్షి పురంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండి ఎన్నో కార్యక్రమాలు జరుపుకోవాలని ప్రతి ఒక్క మహిళను ఉద్దేశిస్తూ వేడుకలను జరుపుకోవడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసినటువంటి కార్పొరేటర్ శ్రీ వాణి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ వుమెన్ ఎంపవర్ మెంట్ అర్పిత, ముఖ్య అతిధులు రాధమ్మ డాక్టర్ ప్రియ, ఐవఫ్ నేషనల్ మెంబర్ ఏ స్రవంతి జయం కుమార్, బిళ్ళ కంటే సృజన, ఐవఫ్ అధ్యక్షురాలు నామోజు నాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఆర్. అవంతి తదితరులు హాజరయ్యారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 55 ఫిర్యాదులు





**శామీర్‌పేట, మార్చి 10 (నిఘా న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (55)ఫిర్యాదులు అందా యన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తు లను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖ లలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి జాతర



**మేడ్చల్, మార్చి 10(నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని ప్రతి సంవత్సరం జరిగే దాక్షాయని దేవి సమేత రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. వారం రోజులపాటు జరిగే జాతర మహోత్సవానికి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్, స్టేట్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మెంబర్ నవీన్ రెడ్డి జాతర మహోత్సవానికి విచ్చేసి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ స్వామి యాదవ్, మణికంఠ గౌడ్, కొడే మహేష్, రఘు గౌడ్,చాపరాజు, సంతోష్ గౌడ్, రామస్వామి, రంజిత్, సద్ది ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జనార్ధన్ రెడ్డిపై కాటసానివి అసత్య ఆరోపణలు




**కొలిమిగుండ్ల, మార్చి 10 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు టిడిపి నాయకులు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు అంబటి జయలక్ష్మి రెడ్డి, అన్నెం జయరామిరెడ్డి, వివేకానంద రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, ఎం.వి శివరామిరెడ్డి, మాట్లాడుతూ రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అసత్య ఆరోపణలు చేయడం తగదని వారు అన్నారు. కొలిమిగుండ్ల మండలం చింతలయ పల్లె గ్రామానికి చెందిన దూదేకుల ఇమాంబి, బత్తుల వరలక్ష్మి కుటుంబాల మధ్య చాలా రోజుల నుండి భూ వివాదం నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాల వారు ఘర్షణపడి దాడులు చేసుకున్నారు. రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ సమస్యకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేకున్నా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిపై వైసీపీ నాయకులు విమర్శించడం తగదని టిడిపి నాయకులు అన్నారు. రెండు కుటుంబాల మధ్య ఉన్న సమస్య రెండు రాజకీయ పార్టీల నాయకుల మధ్య చిచ్చు రేపింది. ఇప్పుడు ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో భూ వివాదం పొలిటికల్ టర్న్ తీసుకుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిపై విమర్శలు చేయడంతో కొలిమిగుండ్ల మండల టిడిపి నాయకులు ఒక్కసారిగా బగ్గుమన్నారు. మా నాయకుడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పై విమర్శలు చేస్తే సహించేది లేదని మా నాయకుడిపై ఒక్క ఈగ వాలిన సహించమని అలాంటిది వైసిపి నాయకులు విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని టిడిపి నాయకులు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకట కొండారెడ్డి, నంద్యాల ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డబిల్ పూర్ గ్రామంలో వైద్య శిబిరం



**మేడ్చల్, మార్చి 10(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో మేడ్చల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 75 మంది షుగర్,బిపి సహ రక్త పరీక్షలు చేయించుకున్నట్లు గ్రామ వైద్యాధికారి క్రిస్టినా తెలిపారు. సేకరించిన రక్త నమూనాల్లో హెచ్ఐవి టెస్టులు నిర్వహించమని తెలిపారు. అనంతరం గ్రామంలో హెచ్ఐవి వ్యాధిపట్ల అవగాహనను కల్పించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వినా కుమారి,కౌన్సిలర్ గోవింద్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ రామ్ రెడ్డి, దివ్య, ఆశ వర్కర్లు కృష్ణవేణి, పద్మ,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**మద్దూర్, మార్చి 10 (నిఘా న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పోలీస్ లు పట్టుకున్నారు. దేవరకద్ర నుంచి కర్ణాటక రాష్ట్రానికి బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యంను ఆదివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మద్దూరు మండలంలోని భూనీడ్ శివారులో బొలెరో వాహనాన్ని పట్టుకొని విచారించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సివిల్ సప్లై డీటీ ఆనంద్ పంచనామా చేసి దుకాణం ఓనర్ దుబ్బ శ్రీనివాసులు,డ్రైవర్ పరుశురాం పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పీడీఎస్ రైస్ ను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచినా, రవాణా చేసినా, ఇతరులకు అమ్మిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పేదల సొంతింటి కల నెరవేరుతుంది

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**వరంగల్, మార్చి 10 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు. ఎస్సీ ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

# లిటిల్ స్కాలర్స్ విద్యార్థులకు అవార్డులు

**పెబ్బేరు, మార్చి10 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఎయిమ్స్ ఒలంపియాడ్‌లో జాతీయ స్థాయిలో, స్కూల్ జోన్ లెవెల్ లో అవార్డుల మోతలను మోగించడం జరిగింది. జాతీయస్థాయిలో జ్ఞాపికా రెడ్డి, నిహాల్, చందన, మనోహర్ గౌడ్, ఎం.పవన్ కుమార్ అనే విద్యార్థులు స్కూల్ జోన్ స్థాయిలో వివిధ తరగతులకు చెంది నటువంటి మరో 20 ర్యాంకులను సాధించడం జరిగింది. ఈ అవార్డులు పొందినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో అవార్డు లను ప్రధానం చేశారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, మార్చి 10 (నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న మహిళలతో ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళలకు శాలువలతో సన్మానించి, మెమొంటో అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమావేశం ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను నియమించి మహిళలకు పాఠశాలలో నిర్వహణ బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాలకు తొలి విడతగా 150 బస్సులను అద్దెకు ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించడం మహిళలకు సంతోష కరమైన విషయమని తెలిపారు. మహిళలు రాజకీయాలలో సైతం రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ నీరజ బాల్రెడ్డి, వివిధ పాఠశాలల మహిళ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, మహిళా డాక్టర్ నుజత్ తహరీన్, వైద్య సిబ్బంది, మహిళా పోలీసులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుచ్చకాయల రైతును అభినందించిన మంత్రి

### ఎకరానికి 20 టన్నుల పుచ్చకాయల సాగు



**దమ్మపేట, మార్చి 10 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యారం లక్ష్మిరెడ్డి అనే రైతు తన పొలంలో పుచ్చ కాయల పంటను సాగు చేశారు. ఆ పొలానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా,కోతుల బెడద రాకుండా పొలం చుట్టూ సోలార్ విద్యుత్ సిస్టం ని ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా పుచ్చకాయల దిగుబడికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. దీంట్లో భాగంగా ఎకరానికి 20 టన్నుల పుచ్చకాయలు దిగబడి చేశారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఫోన్ చేసి లక్ష్మి రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు లక్ష్మి రెడ్డి ప్రభుత్వపరంగా రైతులందరికీ సోలార్ ను సబ్సిడీ మీద ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేశారు. రైతులను ప్రోత్సహించే విధంగా తాను అన్ని రకాలుగా చర్యలు చేపడతానని మంత్రి తుమ్మల లక్ష్మి రెడ్డికి హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగంలో లక్ష్మిరెడ్డిని ఆదర్శంగాతీసుకొని మిగతా రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి తుమ్మల తనకు స్వయంగా ఫోన్ చేసి అభినందించినందుకు రైతు లక్ష్మి రెడ్డి, అవధులులేని ఆనందం పొందానని తెలిపారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం



**పెబ్బేరు, మార్చి10 (నిఘా న్యూస్):** సిపిఎం పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో గుమ్మడం గ్రామంలో గడ్డివాములు దగ్ధమై, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం బృందం దగ్ధమైన గడ్డివాములను పరిశీలన చేశారు. అనంతరం నష్టపోయిన రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. బాల్ రెడ్డి,మండ్ల రాజు మాట్లాడుతూ గుమ్మడం గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు, నలుగురు రైతులకు సంబంధించిన వరి గడ్డివాములు, బుడ్డ పొట్టు దాదాపు 2 లక్షల విలువైన పశు గ్రాసం దగ్ధం కావడం జరిగింది. పశుగాసం ని దగ్ధం చేసిన వ్యక్తిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి నష్టపరిహారం చెల్లించాలి, పశువులకు పశుగ్రాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వెంటనే జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెబ్బేరు శాఖ కార్యదర్శి ఎండి పెద్ద ఖాజా, సిపిఎం మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య, గుమ్మడం సిపిఎం నాయకులు వెంకటస్వామి, గ్రామ పెద్దలు చెన్నయ్య, నాగేష్ నష్టపోయిన రైతులు కృష్ణయ్య, మాసూమ్, వెంకటేశ్వర్లు, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో భవనాన్ని నిర్మించాలి

### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి



**వలిగొండ, మార్చి 10 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో పాత సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాన్ని వెంటనే నిర్మించాలని సింగిల్ విండో చైర్మన్ ల ఎంపికలో రిజర్వేషన్స్ అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం మాజీ ఉపసర్పంచ్ ఆకుల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గ్రామంలో గల పాత సింగిల్ విండో కార్యాలయ భవనం పూర్తిగా శిథిలవస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని దాని స్థానంలో నూతన భవనాన్ని వెంటనే మంజూరు చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగిల్ విండో చైర్మన్ల ఎన్నికలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసిన సింగిల్ విండో చైర్మన్‌ల ఎంపిక విషయంలో రిజర్వేషన్లను అమలు చేయలేక పోతుందని వెంటనే రాష్ట్రవ్యాప్తంగా చైర్మన్ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల గ్రామాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్లపై అధికారులు పర్యవేక్షించాలని సక్రమంగా నీరు పోయక పోవడం వల్ల గతంలో వేసిన సిసి రోడ్లు సంవత్సరంలోపే పగుళ్లు వచ్చాయని, నేడు అలా జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేయడంతో పాటు నిరంతర పర్యవెక్షణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, చేగూరి నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మాడుగుల వెంకటేశం, శాఖ సహాయ కార్యదర్శి రొండి మల్లేశం, నాయకులు గోవు కిష్టయ్య, మెట్టు లక్ష్మమ్మ, మాడుగుల కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ పోటీలలో సేక్రెడ్ హార్ట్ విద్యార్థుల ప్రతిభ



**మోత్కూరు, మార్చి 10(నిఘా న్యూస్):**

నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని విజ్ఞాన దర్శనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాంప్లెక్స్‌లో రాష్ట్రస్థాయిలో వివిధ కేటగిరీలో నిర్వహించిన సైన్స్ పోటీలలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఆదివారం నిర్వహించిన సైన్స్ పోటీలలో వేషధారణ విభాగంలో జి.నిఖిత (కల్పనా చావ్లా) ప్రథమ, పి.ప్రేమ్ చందు (సివి రామన్) ద్వితీయ, కవితల విభాగంలో కే.పౌర్ణమి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వ్యాసరచన విభాగంలో జి.రిచిత, పాటల పోటీ విభాగంలో ఎస్.శ్రీనిధి, ఎల్.బన్ను ప్రోత్సాహక బహుమతులను గెలుచుకున్నారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎం.తానయ్యా, సైన్స్ ఉపాధ్యాయులు యన్.కృష్ణ, ఎం.లూర్దు మేరి,వి.లక్ష్మి భవాని తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# వేసవి జాగ్రత్తలపై డిఎంహెచ్ ఓ సూచనలు



**తాడ్వాయి, మార్చి 10 (నిఘా న్యూస్):** సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల పరిధిలోని కొండపర్తి గ్రామంలో సోమవారం ములుగు జిల్లా డిఎం హెచ్ ఓ. గోపాలరావు పర్యటించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలు ఎండాకాలంలో వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచి నీటిని ఎక్కువగా త్రాగాలని, వ్యవసాయ నిమిత్తం వెళ్లేటప్పుడు తలకు రుమాలు, టవళ్లు చుట్టుకోవాలని, ఒకవేళ వడదెబ్బకు గురైనచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువెళ్లాలని డిఎం హెచ్ ఓ గోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి స్ఫూర్తితో... విజయాలను అందుకుంటున్న మహిళలు

### పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించిన రాజేశ్వరి



**హైదరాబాద్, మార్చ్ 10 (నిఘా న్యూస్):** రాష్ట్ర రజక మహిళా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పారిశుద్ధ్య మహిళలకు చీరలు స్వీట్లు పంపిణీ అందజేసినట్లు వివరించారు. మనం ప్రతిరోజు వేసే చెత్త చెదరాన్ని ఉదయం లేచే సరికి పరిశుభ్రం చేసి మన ఆరోగ్యాలను కాపాడుతున్న మహిళలు గొప్పవారని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించుకోవడం గౌరవప్రదమైన కార్యక్రమముగా భావించి చీరలు స్వీట్లను అందజేసినట్లు రాజేశ్వరి పేర్కొన్నారు. మెట్టుగూడ కేశవ్ నగర్ కాలనీలో తమ వృత్తిని నిర్వహిస్తూ, మన ఆరోగ్యాలను కాపాడుతున్న వారి సేవలను గుర్తు చేసుకోవడం మన అందరి బాధ్యతగా రాజేశ్వరి అభివర్ణించారు. సావిత్రిబాయి చేసిన సాహసంతోనే నేడు మహిళలు తమ హక్కుల కోసం పోరాటం చేసి విజయాలను సాధిస్తున్నారని ఆమె సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాన్వి,లలిత, యాదమ్మ, శంకరమ్మ పోచమ్మ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో చెరువుల సుందరీకరణ

**న్యాయపరమైన చిక్కులను వేగవంతంగా పరిష్కరించండి**

**టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**



**శేరిలింగంపల్లి, మార్చి10 (నిఘా న్యూస్):** చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటితో కలిసి సమీక్ష నిర్వహించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, చెరువుల సుందరికరణలో భాగంగా పటేల్ చెరువు, గంగారాం పెద్ద చెరువుల సుందరికరణలో భాగంగా న్యాయ చిక్కులు ఏర్పడటంవలన కోర్ట్ పరిధిలో ఉండటం వలన సుందరికరణ పనులకు ఆటంకం ఏర్పడినది అని, పనులలో జాప్యం నెలకొంది అని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టిడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి, పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. కైదమ్మ కుంట చెరువు సుందరికరణకు తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ నాగిరెడ్డి, టీపీఎస్ రాకేష్, సర్వేయర్ జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోచారంలో.. కౌన్సిలర్ల గౌరవ వేతనం బకాయిలు పెట్టిన అధికారులు

**జీతాలకోసం మున్సిపల్ సిబ్బంది ఎదురుచూపులు..!**




**ఘట్‌కేసర్, మార్చి 10 (నిఘా న్యూస్):** మాకు జీతాలు ఎప్పుడు ఇస్తారు సార్ అంటూ పోచారం మున్సిపాలిటీ సిబ్బంది జీతాల కోసం ఎదురుచూపులు. పోచారం మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి రెండు నెలలుగా జీతభత్యాలు లేక పూట గడువు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మారడం లేదని తలలు బాదుకుంటున్నా సామాన్య ఉద్యోగస్తులు. నెలంతా పనిచేసి జీతాల కోసం ఎదురుచూపులు తప్పడం లేదని వారు వాపోతున్నారు. ఇటు మున్సిపల్ కమిషనర్ అటు ప్రభుత్వ ఉన్నతాధికారులు మా జీతభత్యాలపై దృష్టి పెట్టి ప్రతినెల సక్రమంగా జీతాలు ఇవ్వాలని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లో జీతాలు ఉన్న అధికారుల జీతాలను ఆపుకొని మా జీతాలను నెల, నెల సక్రమంగా ఇవ్వాలని సిబ్బంది కోరారు. అంతేకాకుండా పోచారం మున్సిపాలిటీలో 6,7 నెలలనుండి కౌన్సిలర్ల గౌరవ వేతనం కూడా ఇవ్వలేనంత అలసత్వంలోకి రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయిందని కొందరు కౌన్సిలర్లు వాపోతున్నారు. పాలకవర్గం ఉన్నప్పుడు చైర్మన్, కమిషనర్లను కౌన్సిలర్లు ఏనాడు ఇబ్బంది పెట్టలేదని వారు గుర్తించు కోవాలని సూచించారు. ఇకనైనా సిబ్బందికి ఇచ్చే జీతాలను, కౌన్సిలర్ల గౌరవ వేతనాలను త్వరలో ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

## నరసింహుని నామస్మరణతో మారు మ్రోగిన పుర వీధులు





**జగ్గంపేట, మార్చి 10 (నిఘా న్యూస్):** కోరిన కోరికల్ని తీర్చే నరసింహని రథోత్సవం సోమవారం కనులు పండగగా జరిగింది. మధ్యాహ్నం ప్రత్యేక పూజలు చేసి రథాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు హాజరైనారు. అనంతరం పురవీధుల గుండా రథోత్సవ అత్యంత కనుల వైభవంగా జరిగింది. ఉభయ రాష్ట్రాలు, విదేశాల నుండి వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారికి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ రథోత్సవములో ప్రత్యేకంగా రథం పైకి భక్తులు అరటి పండ్లు విసరడం ఆనవాయితీ. ఈ రథోత్సవ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్నవరం దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో విద్యుత్ మీటర్ల.. బహిరంగ వేలం

- రహదారిపై అనుమతులు లేకుండా నిర్మించిన ఆసుపత్రి కమాన్
- నోటీసులతో కాలం గడుపుతున్న మునిసిపల్ కమిషనర్
- విద్యుత్ మీటర్ బిగించిన అధికారులు
- నిఘా కథనాలతో వెంటనే తొలగించిన వైనం
- కబ్జాలు చేయండి విద్యుత్ మీటర్లు బిగించండి
- ఆసుపత్రి కమాన్ తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎం సిపిఐ నేత మార్టిన్






**మేడిపల్లి, మార్చి 10 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిరాకిల్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కమాన్ నిర్మాణాన్ని తొలగించాలంటూ పీర్జాదిగూడ స్పెషల్ ఆఫీసర్‌కు ఎం సిపిఐ మండల కార్యదర్శి ముడి మార్టిన్ ప్రజావాణిలో పిర్యాదు చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మిరాకిల్ హాస్పిటల్‌కు సంబంధించి ఏవిధమైన అనుమతులు లేకుండా ప్రధాన రహదారిపై కమాన్ నిర్మించారని. వాహన రాకపోకలకు, పాదాచారులకు ద్విచక్ర వాహనాలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. గతంలో కమిషనర్ కు పిర్యాదు చేయగా హాస్పిటల్ యాజమాన్యానికి రెండు నోటీసులు ఇచ్చిన యాజమాన్యం స్పందించక పోవడం. మూడు నెలలుగా కమిషనర్ కాలయాపన చేయడంపై ప్రజలకు పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఒక సామాన్య మానవుడు చిన్న తప్పులు చేస్తే వెనువెంటనే నిర్మాణాన్ని కూల్చి వేయడం చేస్తారు. కానీ వీరికి మాత్రం నోటీసులు ఇవ్వడం కాలయాపన చేయడం జరుగుతుంది తప్ప చర్యలు శూన్యం. కమాన్ కు అక్రమంగా విద్యుత్ మీటర్ అమర్చి లైటింగ్ ఇవ్వడం జరిగింది. పీర్జాదిగూడ ఏఈ కి పిర్యాదు చేయగా వెంటనే విద్యుత్ మీటర్ తొలగించారు. కానీ అక్రమ కనెక్షన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోలేదు. ఆశ్చర్యం ఏమిటంటే మీటర్ అమర్చడం ఏఈ దృష్టికి తీసుకురాకుండా మీటర్‌ను ఎలా అమర్చారు. పై అధికారులు వారిపై ఏమి చర్యలు తీసుకున్నారని ప్రజలకు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా మిరాకిల్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కమాన్ నిర్మాణాన్ని తొలగించాలని అలాగే మీటర్‌ను మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మార్టిన్ అధికారులను కోరారు.

## దేవాలయ భూములను... రాంకో సిమెంట్‌కు ఎలా అప్పగిస్తారు?

**ఎన్నో ఏళ్లుగా దేవాలయ భూముల్లో సాగు చేసుకుని బతుకుతున్నాం**

**జిల్లా కలెక్టర్ కు గోడు వినిపించిన బాధిత రైతులు**



**కొలిమిగుండ్ల, మార్చి 10 (నిఘాన్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామానికి చెందిన రైతులు రాంకో సిమెంట్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారు ఫిర్యాదు చేశారు. కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామంలో ఉన్న దేవదాయ శాఖ భూములను అధికారులు రాంకో సిమెంట్ కంపెనీకి అప్పగించారని గ్రామానికి చెందిన రైతులు ఆరోపించారు. గ్రామ ప్రజలకు తెలియకుండా దేవదాయ శాఖ భూములను రాంకో సిమెంట్ కంపెనీకి అధికారులు అప్పగించడం పై కలవటాల గ్రామానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుండి దేవదాయ శాఖ భూములను గ్రామం నడిబొడ్డున బహిరంగ వేలం ద్వారా వేలం ప్రకటన ద్వారా గ్రామానికి చెందిన రైతులు వేలంపాట పాడి భూములను సాగు చేసుకుంటున్నారు. ఇలాంటి భూములను గ్రామ ప్రజలు రైతులకు తెలియకుండా దేవదాయ శాఖ భూములను రాంకో సిమెంట్ కంపెనీకి ఎలా అప్పగిస్తారని అధికారులపై గ్రామానికి చెందిన రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా దేవదాయశాఖ భూములను రాంకో సిమెంట్ కంపెనీకి కాకుండా కలవటాల గ్రామానికి చెందేటట్లు చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ రాజకుమారిని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట

## తెలంగాణలో ఆయిల్ పామ్.. పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



**ఖమ్మం, మార్చి 10(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తృతంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపడుతోందని ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. తెలంగాణ ప్రభుత్వం పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం 91,200 హెక్టార్లు సాగులో ఉండగా, ఏటా 40వేల హెక్టార్ల వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది అన్నారు. ఆయిల్ పామ్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చడం, జాతీయ ఆహార చమురు సరఫరాలో గణనీయంగా దోహదపడటం ఈ కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ (ఐసిఏఆర్-ఐఐఓపిఆర్) ఆయిల్ పామ్ పరిశోధనను నిర్వహిస్తున్న ఏకైక జాతీయ సంస్థ అన్నారు.తెలంగాణ విస్తరణ ప్రణాళికల దృష్ట్యా, రైతులకు శాస్త్రీయ సహకారం అందించడానికి రాష్ట్రంలో ఆయిల్ పామ్ పరిశోధన కోసం ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశోధన అభివృద్ధికి అవసరమైన భూమిని కేటాయించడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది అని తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ పామ్ (ఎన్ ఎం ఈ ఓ-ఓపి) సుస్థిర వ్యవసాయానికి మద్దతునిస్తూనే, నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని ప్రోత్సహిస్తుంది కావున,గౌరవనీయులైన వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రిని దీని ఏర్పాటుకు అవసరమైన చర్యలను చేపట్టాల్సిందిగా కోరారు.



ప్రభుత్వ భూములు భూకబ్జా దారుల చేతుల్లో హం ఫట్ అవుతున్నాయి. అధికారులకు పలు విధాలుగా తెలియ చేసినా స్పందించక పోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వ స్థలాలు రక్షించేందుకు తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని బోడుప్పల్ బిజెపి నేత దాసరి మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

– బోడుప్పల్, మార్చి 10 (నిఘా న్యూస్):







తటి పిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌తో కలిసిన కాంగ్రెస్ నేతలు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తామని చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ సభ్యులు సుధాకర్ శెట్టి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చర్ల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రావుల సుధాకర్ కురుమ తదితరులు టీపీసీసీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు మీనాక్షి నటరాజన్ ప్రకటనతో ఊపిరి వచ్చిందని పేర్కొన్నారు. హెచ్చరించారు.

## కేంద్ర నిధులను మళ్లించి... విద్యార్థులను నష్టపరిచిన వైసిపి

**ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీచేయాలి**

**లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**న్యూఢిల్లీ, మార్చి 10 (నిఘా న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం శ్రీ పథకం నిధులు సకాలంలో అంధక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఆ నష్టాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ భర్తీ చేసి ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులను ఆదుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఢిల్లీలో లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర వాటాను స్వీకరించిన 30రోజులలోపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర వాటాలను ఎస్ఎన్ఏ ఖాతాకు బదిలీ చేయాలని, అయితే, 2023-24ఆర్థిక సంవత్సరంలో,వైసిపి ప్రభుత్వం మొదటి విడత బదిలీని 136రోజులు ఆలస్యం చేసిందని, 142రోజుల తర్వాత కూడా రెండవ విడత బదిలీ కాలేదని, ఈ జాప్యాల కారణంగా పీఎం శ్రీ పథకం అమలు తీవ్రంగా ప్రభావితం చేశాయని, దీంతో విద్యార్థులకు చాలా అవసరమైన విద్యాపరమైన మౌలిక సదుపాయాలు, సంస్కరణలు లేకుండా పోయాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు.

## వర్గీకరణ అమలు అయ్యేంతవరకు... ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి


- ఉద్యోగాల్లో ఎస్సీలకు అన్యాయం చెయ్యొద్దు
- సిఎం రేవంత్ రెడ్డికి మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి




**కీసర, మార్చి 10 (నిఘా న్యూస్):** ఎస్సి వర్గీకరణ చట్టం అయ్యేవరకు కొత్త ఉద్యోగాల భర్తీ నిలిపేయాలి మంద కృష్ణ మాదిగ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఉద్యోగాల నియామకం ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు కొత్త ఉద్యోగాల నియామకం ఆపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగా ఇచ్చేటు వంటి ఉద్యోగ నోటిఫికేషన్లను ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంతవరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇయ్యరాదని ఇప్పటివరకు ఇచ్చిన వాటిని వర్గీకరణ చట్టం అమలయ్యేంత వరకు నిలిపి వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఇప్పటి వరకే గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ల వలన ఎస్సీల వర్గీకరణ చేయక పోవడంతో మాదిగలు పెద్ద ఎత్తున నష్టపోయారని, ఇప్పటికైనా ఆ తప్పులు ప్రభుత్వం చేయకుండా ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు అన్ని ఉద్యోగ నియమకాలు నిలిపి వేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ముందుకు వెళుతుందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కొత్త నియమాకాలను చేపట్టినట్లయితే నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున నష్టపోతారని, ఇప్పటివరకు నష్టపోయింది చాలు అని మరింత నష్టపోయేందుకు మాదిగలు సిద్ధంగా లేరని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జరిగిన ఉద్యోగ నియామకాలలో కొంతమంది దొంగ చాటున ఎస్సీ ధ్రువపత్రాలను తీసుకొని ఉద్యోగాలలో చలామణి అవుతున్నారని వారిని వెతికి పట్టి ఉద్యోగాల నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాంటి ఉద్యోగాలు చేసే వారిపై విజిలెన్స్ సంస్థను ఉపయోగించి అక్రమంగా ఉద్యోగాలు చేస్తున్నటువంటి ఇతర కులస్తుల వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ఉద్యోగాలలో అర్హులైన ఎస్సీలకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయనట్లయితే ప్రభుత్వంపై వ్యతిరేకంగా నిరసనలు ధర్నాలు పెద్ద ఎత్తున చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఏండ్ల తరబడి కొనసాగుతున్న రైల్వే బ్రిడ్జి పనులు

- నిర్మాణ పనుల ఆలస్యంపై పలు అనుమానాలు ఉన్నాయని ఆరోపణలు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి అధ్యక్షులు మహిపాల్ రెడ్డి



**ఘట్‌కేసర్, మార్చి 10 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఘట్కేసర్ బిజెపి అధ్యక్షుడు గుమ్మడి మహిపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఏండ్ల తరబడి కొనసాగుతున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారని వారు ఆందోళన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఇకనైనా నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల ఆలస్యంపై ప్రశ్నిస్తూ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి, రహదారులు భవనాల శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బ్రిడ్జి పనులు నత్తనడక నడుస్తున్నాయని కాంట్రాక్టర్‌ని సంప్రదిస్తే నిధులు రావడంలేదు అందుకే పనులు చేయడం లేదని వారు అన్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్ ప్రభుత్వాల మధ్య సరియైన ఒప్పందాలు లేక పనులు నూతనడక నడవడం వల్ల సామాన్య ప్రజలు, వాహనదారులు, పాదాచారులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన వారికి వివరించారు. మరికొందరు రైల్వే ట్రాక్ నుండి వెళుతున్న సమయంలో గేటు గంటల తరబడి పడుతుందని దీంతో కొందరు ఎమర్జెన్సీ ఉన్న సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. వీలైనంత త్వరలో రైల్వే బ్రిడ్జి పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి తేవాలని వినతి పత్రాన్ని అందజేశారు. నిధులు ఆలస్యంపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట మధుసూదన్ రెడ్డి మున్సిపల్ యువ మోర్చా ఉపాధ్యక్షుడు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com